## రవి సంబంధిత యోగాలు

జ్యోతిష్యంలో సూర్యుని రవి అంటారు అలా సూర్యునికి సంబంధించిన యోగాలు ఇక్కడ సూచించ బడ్డాయి.

1. **బుధాదిత్య యోగం** : రవి బుధుడు ఏ రాశిలో ఉన్నా దానిని బుధాదిత్య యోగం అంటారు.

**ఫలితం**:- సామర్ధ్యం సూక్ష్మగ్రాహి, విచక్షణతో కూడిన కార్యాలు, పట్టు వదలని ప్రయత్నం వీరి స్వంతం.

2. **శుభవేశి యోగం** : రవికి 2వ స్తానంలో శుభగ్రహాలు ఉంటే శుభవేశి యోగం అంటారు.

**ఫలితం**:- ప్రశాంత జీవితం, కీర్తి, మర్యాద మరియు అదృష్టం వరించుట.

3. **శుభవాశి యోగం** : రవికి 12వ స్తానంలో శుభగ్రహాలు శుభవాశి యోగం అంటారు.

**ఫలితం**:- కీర్తి, సంపద, పలుకుబడి, వాక్పరిమ మరియు స్వయంకృషితో అభివృద్ధి.

4. **ఉభయరాశి యోగం** : 2, 12 స్థానాలలో శుభగ్రహాలు ఉంటే ఉభయరాశి యోగం అంటారు.

**ఫలితం**:- సంతోషం, సంపద, కీర్తి, మర్యాద, పలుకుబడి మరియు ప్రయత్నంతో ముందుకు రావడం.

## చంద్రుడు సంబంధిత యోగాలు

5. **చంద్రమంగళ యోగం** : చంద్రుడు మరియు కుజుడు ఒకే స్థానంలో ఉన్నా నేక చంద్రునికి కేంద్రంలో అంటే 1, 4, 7, 10 స్థానాలలోఉంటే చంద్రమంగళ యోగం అంటారు.

**ఫలితం**:- రసాయన మరియు ఔషధ వ్యాపారంలో విజయం. మనో చంచలం రావడానికి అవకాశం.

6. **వసుమతి లేక లక్ష్మి యోగం** : చంద్రునికి ఉపజయ స్థానాలయిన 3, 6, 10, 11 స్థానాలలో బుధుడు, శుక్రుడు మరియు గురువు ఉంటే వసుమతి లేక లక్ష్మి యోగం అంటారు.

**ఫలితం**:- అకస్మాత్తుగా ధనాగమనం. ఎన్ని కష్టాలు ఎదురైనా ఈ యోగ జాతకులకు ధనం కొరత ఉండదని శాస్త్రం చెప్తుంది.

7. **గజ కేసరి యోగం** : చంద్రునికి కేంద్రంలో గురువు ఉంటే గజ కేసరి యోగం అంటారు.

**ఫలితం**:- కీర్తి ప్రతిష్టలు, శత్రుజయం, ధనాగమనం, సంపద మరియు దీర్ఘాయువు.

8. **అనపా యోగం** : చంద్రునికి 12 స్థానాలలో రాహువు, కేతువు మనహా మీలిన గ్రహాలు ఉంటే అనపా యోగం అంటారు.

**ఫలితం**:- ఆరోగ్యమైన శరీరం.

9:**శునభా యోగం** : చంద్రునికి 2లో రాహువు, కేతువు మనహా మీలిన గ్రహాలు ఉంటే అనపా యోగం అంటారు.

**ఫలితం**:- స్వప్రయత్నంతో సంపాదన.

10. **మేఘుదృవా యోగం** : చంద్రునికి 2, 12 స్థానాలలో ఏగ్రహాలు లేకుంటే అనపా యోగం అంటారు.

**ఫలితం**:- ఈ యోగం పీడ మరియు కీడు కలిగిస్తుంది. అయినా కేంద్రం అంటే 1, 4, 7, 10 స్థానాలలో ఏదైనా గ్రహం ఉంటే నివృత్తి ఉంటుంది.

